క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. 32 మందికి చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. నాయకులు నరేందర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, షౌకత్‌అలీ, వెంకట్‌రాం రెడ్డి, రాంచంద్రం, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం కాంగ్రెస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మందికి చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కిష్టయ్య తెలిపారు. కాంగ్రెస్ మండల యూత్ విభాగం అధ్యక్షుడు శ్రీరాంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల అందజేత

భిక్కనూరు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డికి మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన ఆడపిల్లల తండ్రుల సంఘం ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్‌రెడ్డిని శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు. సంఘం ప్రతినిధులు పెరుక రమేష్, జిల్లె కొండల్, మద్ది సూర్యం, తక్కళ్ల ప్రవీణ్, నాగర్తి రమేష్‌రెడ్డి, నాగర్తి పోతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీకాలు తప్పక వేయించాలి



రాజంపేట: పాడిపశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా సహాయ సంచాలకులు సంజయ్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల పశువైద్యాధికారి అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాడి పశువులకు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జూనియర్ వెటర్నరీ అధికారి రాజవీరయ్య, వెటర్నరీ అసిస్టెంట్ హాజీ, సిబ్బంది రమేష్, రాములు, రాజేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

కృష్ణాజీవాడిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి): కృష్ణాజీవాడిలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుందని, కట్టిన పశువులు ఇడచుకుపోయే ప్రమాదం ఉందన్నారు. తప్పనిసరిగా టీకాలను వేయించాలని సూచించారు. వైద్యాధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

మానసికంగా ప్రశాంతంగా ఉండాలి



ఎల్లారెడ్డి: విద్యార్థులు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని మానసిక వైద్యులు డాక్టర్ రమణ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ..విద్యార్థులు చిన్న విషయాలకు మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ప్రతి విషయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. ప్రిన్సిపల్ నిజాం, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.


ఆర్థిక సాయం



భిక్కనూరు: తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌కు చెందిన విద్యార్థి ప్రీతమ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ప్రీతమ్ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో యూనివర్సిటీ తరఫున విరాళాలు సేకరించి గురువారం రిజిస్ట్రార్ యాదగిరి చేతుల మీదుగా రూ. లక్ష 13 వేల 3 వందల చెక్కును ప్రీతమ్‌ మేనమామకు ఇచ్చారు. ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువత

- రామారెడ్డిలో ఏరులై పారుతున్న మద్యం
- ఫోన్ కొడితే ఏ సమయమైనా.. ఎక్కడికైనా సరఫరా



రామారెడ్డి: రామారెడ్డిలో ఒక్క ఫోన్ కొడితే చాలు.. ఎక్కడికైనా ఏ రాత్రి అయినా మందు డెలివరీ చేస్తారు. ఆ ఊరు 2016లో మండల కేంద్రంగా ఏర్పాటు కాగానే కొత్త వైన్స్ మంజూరైంది. ఆ తర్వాత ఏడు బెల్ట్ షాపులు వెలిశాయి. 7 బెల్టు షాపులు రాత్రి పగలు మందు బాబులకు సేవలందిస్తున్నాయి. ఒకప్పుడు గ్రామం పేరు చెప్పగానే గుర్తొచ్చేది రథాలు. కానీ ఇప్పుడు ప్రస్తుతం మద్యం ఏరులై పారుతుంది. మద్యం మత్తులో యువత ఆత్మహత్యలకు పాల్పడడంతో పాటు మందుకు ఇంకా పైసలు ఇవ్వాలని వాటర్ ట్యాంకులు ఎక్కి తల్లిదండ్రులను బెదిరిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లోనే పోలీసుల మీద దాడి చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. ప్రజలు మద్యం బారిన పడి ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడుతున్నారు. మండల కేంద్రం ఏర్పాటైన తర్వాత బెల్టు షాపుల సంఖ్య బాగా పెరిగింది. ఒక్కో మందు సీసాపై అదనంగా డబ్బులు తీసుకుంటూ బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తున్నారు. ఒక్క రామారెడ్డిలోనే ఒక్కో బెల్టు షాపులో రోజుకు రూ.20 వేల నుంచి 40 వేల వరకు అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి..

మండల కేంద్రం రామారెడ్డిలోనే కాదు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. రామారెడ్డి మండలంలో 18 పంచాయతీలుండగా ప్రతి గ్రామంలో అడ్డూ అదుపూ లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బెల్టు షాపులకు వీడీసీ ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ, పోలీసులు కానీ ఫోన్ చేసినా అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కనపడటం లేదు.

బెల్టు షాపులను బంద్ చేయాలి



తండాల్లో విచ్చలవిడిగా మందు అమ్ముతున్నారు. మందు షాపులను బంద్ చేయించాలి. పైసలన్నీ మందుకే ఖర్చు పెడుతున్నారు. పోలీసులు కూడా ఏం చర్యలు తీసుకోవడం లేదు.

– భూక్యా సరస్వతి, స్కూల్ తండా

కుటుంబాలపై ఆర్థిక భారం



గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులను నడిపిస్తున్నారు. ఆర్థిక భారంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గ్రామాలు, తండాల్లో బెల్టు షాపులను పూర్తిగా బంద్ చేయించాలి.

– బుచ్చిరెడ్డి, స్కూల్‌తండా

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి



బీబీపేటలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



ఉగ్రవాయిలో హాజరు పట్టికను పరిశీలిస్తూ..

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి
- పలు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

బీబీపేట/కామారెడ్డి రూరల్: విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సూచించారు.కొద్ది రోజులుగా బీబీపేట మండల కేంద్రంలోని టీఎస్‌ఎస్‌ఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ రద్దు, కొత్త వారి నియామకం తదితర కారణాలతో గురువారం పాఠశాలను సందర్శించారు. అలాగే కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి, ఉగ్రవాయి గ్రామ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థులకు మంచి భోజనం, విద్య అందేలా చూడాలని సూచించారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

మాచారెడ్డి: వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన సేవలు అందించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మాచారెడ్డి పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరు పట్టిక, మందుల నిల్వ రిజిస్టర్‌లను పరిశీలించారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని, వారితో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. సీహెచ్‌వో వెంకటేశ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులపై ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోంది



బాన్సువాడ: విద్యార్థుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు నిఖిల్ గౌడ్ అన్నారు. గురువారం బాన్సువాడలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరుతో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బకాయిలు విడుదల చేయాలని లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు భాను, ప్రశాంత్, దినేష్, గణేష్, అరుణ్, సందీప్ ఉన్నారు.

బీర్కూర్ బంద్ ప్రశాంతం



బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం తలపెట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో బీర్కూర్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఉదయం నుంచే వ్యాపార, విద్యా సంస్థలు, పెట్రోల్ బంక్‌లు స్వచ్ఛందంగా మూసివేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బంద్ కొనసాగింది. పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. బంద్‌కు సహకరించిన ధన్యవాదాలని హిందూ సంఘాల నేతలు పేర్కొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న స్టేట్ కో–ఆర్డినేటర్ అశోక్

బాన్సువాడ రూరల్: బ్యాంకింగ్ సేవలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో–ఆర్డినేటర్ అశోక్ అన్నారు. గురువారం ఆయన తిర్మలాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రతి ఒక్కరు బ్యాంకు అకౌంట్ కలిగి ఉండాలని, నామినీ పెట్టుకోవాలన్నారు. అలాగే బ్యాంకుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై ఇన్సూరెన్సు పొందాలన్నారు. జిల్లా కో–ఆర్డినేటర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అవినాష్‌రెడ్డి, కౌన్సిలర్లు బాలక్రిష్ణ, పర్వయ్య, అనుదీప్, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి



అవగాహన కల్పిస్తున్న సైకియాట్రిస్ట్ రమణ

లింగంపేట(ఎల్లారెడ్డి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదవాలని సైకియాట్రిస్ట్ డాక్టర్ రమణ సూచించారు. గురువారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వాటిని అధిగమించడానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మానసిక సమస్యలకు సైకియాట్రిస్ట్‌ని సంప్రదించాలన్నారు. టోల్‌ఫ్రీ నంబర్ 14416ను వినియోగించుకొని కౌన్సిలింగ్ పొందవచ్చన్నారు. ప్రిన్సిపాల్ నరేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు హిమబిందు, జిల్లా సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, సీహెచ్‌వో రమేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పరిశీలన



కామారెడ్డి టౌన్: మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రామేశ్వరపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ గురువారం పరిశీలించారు. ఇళ్లలో నివసిస్తున్న స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాలు, మురికి కాలువలు, నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని కాలనీవాసులకు చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. కమిషనర్ సుజాత, ఆర్‌ఐ పూల్‌సింగ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

ఇన్‌చార్జి ఏపీవోగా శివకుమార్

నిజాంసాగర్(జుక్కల్): మండల ఉపాధి హామీ ఇన్‌చార్జి ఏపీవోగా శివకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పిట్లం మండల ఈజీఎస్ ఈసీగా పనిచేసిన శివకుమార్, నిజాంసాగర్ మండల ఈసీగా బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఏపీవో శ్రీనివాస్ సదాశివనగర్‌కు బదిలీ కావడంతో శివకుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.

బాన్సువాడ అభివృద్ధికి నిధులు మంజూరు



మాట్లాడుతున్న చైర్మన్ గంగాధర్

బాన్సువాడ: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు. గురువారం బాన్సువాడ మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. అమృత్ 2.0 పథకం ద్వారా పట్టణ తాగునీటి అవసరాలకు రూ.52 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. 19 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.3.10 కోట్లు మంజూరైనట్లు, త్వరలో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరించే ఆటోలకు జీపీఎస్ అమరుస్తున్నామని ఆయన అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి రాజు తదితరులున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



అంబారిపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, తదితరులు



పిట్లంలో.. చైర్మన్ శప్తం రెడ్డి



భవానీపేటలో.. డీఆర్‌డీవో సురేందర్



దుర్కిలో.. తహసీల్దార్ బావయ్య

దోమకొండ: అంబారిపేటలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఎంఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యం ఏ–గ్రేడ్‌కు రూ.2320, సన్నరకం ధాన్యానికి రూ.2320తో పాటు రూ.500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అదేవిధంగా సాధారణ రకం వడ్లకు రూ.2300 అందిస్తామని వివరించారు. భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాతరాజు, బీబీపేట సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వర్, సీనియర్ నాయకులు పల్లె రామస్వామిగౌడ్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ): దుర్కిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ బావయ్య ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్, ఏఈవో సుమ, పంచాయతీ కార్యదర్శి సరిత, నాయకులు నారాగౌడ్, నారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద(జుక్కల్): మండలంలోని ఫత్లాపూర్, బిచ్కుందలో గురువారం సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ బాలాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదవరావు, కాంగ్రెస్ నాయకులు విఠల్‌రెడ్డి, సొసైటీ స్టాఫ్ శ్రావణ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లో అచ్చంపేట, మల్లూర్, గున్కుల్ సొసైటీల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్, సొసైటీల చైర్మన్లు నర్సింహారెడ్డి, ఒంటరి కళ్యాణి, వాజిద్‌అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్యగారి ఆకాశ్, బాల్ సాయిలు, శ్రీనివాస్, రమేష్, రాములురాథోడ్ తదితరులున్నారు.

పిట్లం(జుక్కల్): స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం వరి, సోయా కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ శప్తంరెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంబిగే హన్మాండ్లు, నాయకులు జొన్న మోహన్ రెడ్డి, షేక్ నజీర్, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): భవానిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీవో పీడీ, మండల ప్రత్యేకాధికారి సురేందర్ ప్రారంభించారు. డీపీఎం రమేశ్‌బాబు, ఎల్‌డీఎం రవికాంత్, ఎంపీడీవో నరేష్, ఏపీఎం శ్రీనివాస్, కార్యదర్శి అశ్వక్, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మాల్తుమ్మెద సొసైటీ ఆధ్వర్యంలో గురువారం వెంకంపల్లి, లింగంపల్లికలాన్, బంజరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ నర్సింలుతోపాటు డైరెక్టర్లు ప్రత్యేకపూజలు చేశారు. సొసైటీ సీఈవో సందీప్, రైతులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో కాటేపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.చిన్నకొడప్‌గల్ సింగిల్ విండో చైర్మన్ నాగిరెడ్డి, వైస్ చైర్మన్ గంగాగౌడ్, ఏఈవో రూప, సొసైటి కార్యదర్శి హన్మండ్లు, నాయకులు మల్లప్ప పటేల్, మొగుల గౌడ్ పాల్గొన్నారు.

పర్సన్ ఇన్‌చార్జీలను తొలగించాలని వినతి



భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్, కాచాపూర్ సింగిల్ విండోలకు నియమించిన పర్సన్ ఇన్‌చార్జీలను తొలగించి పాత పాలకవర్గాలను పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా సహకార శాఖ అధికారి రాంమోహన్‌కు బస్వాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ మద్ది స్వామి, మాజీ డైరెక్టర్లు రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజు, నర్సింలు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. రాజకీయ స్వార్థంతో పర్సన్ ఇన్‌చార్జీలను నియమించారని, వెంటనే వారిని తొలగించి పాలక మండలిని పునరుద్ధరించాలని ఈ విషయమై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే హైకోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.

ఎస్జీటీలకు ఓటుహక్కు కల్పించాలి



బాన్సువాడ రూరల్: ఎస్జీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం బోర్లం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్జీటీ ఉపాధ్యాయ సంఘం నాయకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటుహక్కు ఇవ్వాలన్నారు. అలాగే 317–జీవోతో నష్టపోతున్న ఎస్జీటీలకు సొంత జిల్లాలకు పంపించి న్యాయం చేయాలన్నారు. ఉపాధ్యాయులు సాయిరాం, గోపి, చైతన్య, రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రమోషన్లలో జాప్యం.. నిరసన తెలిపిన అధ్యాపకులు



నిరసన వ్యక్తం చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు

భిక్కనూరు: విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో జరుగుతున్న జాప్యంపై తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో గురువారం వారు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రిన్సిపాల్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో ధర్నా చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆచార్యుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్‌బాబు, ప్రతినిధులు హరిత, అంజయ్య, నాగరాజు, ప్రతిజ్ఞలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఉచిత ఎల్‌ఎఫ్‌టీ పరీక్షలు

కామారెడ్డి టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఆదిత్య ఆస్పత్రిలో లివర్ ఫంక్షన్ టెస్ట్(ఎల్‌ఎఫ్‌టీ)లను ఉచితంగా చేశారు. 45 మందికి ఈ పరీక్షలు నిర్వహించి రిపోర్టులను అందజేశారు. వైద్యుడు అజయ్‌పేరాల అవగాహన కల్పించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు రాజశేఖర్ తదితరులున్నారు.

పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే



పిట్లం(జుక్కల్): రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శంకర్ బుధవారం మృతి చెందారు. గురువారం గ్రామంలో నిర్వహించిన అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే పాల్గొని శంకర్ పాడె మోశారు. నాయకులు వాసరి రమేష్, లక్ష్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు



బాన్సువాడ రూరల్: హైద్రాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి విభాగం రాష్ట్ర సదస్సుకు బాన్సువాడ నుంచి ఆపార్టీ విద్యార్థి విభాగం నాయకులు తరలివెళ్లారు. వీరికి బాన్సువాడ నియోజకవర్గ నేత జుబేర్ వాహనాలు సమకూర్చారు.

వాటర్ ప్యూరిఫయర్ వితరణ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట పీహెచ్‌సీకి గురువారం మండలకేంద్రంలోని వాటర్ ప్యూరిఫికేషన్ సిస్టం షాప్ యాజమానులు రూ.10వేల విలువ గల వాటర్ ప్యూరిఫయర్ మిషన్‌ను ఉచితంగా అందజేశారు. పీహెచ్‌సీ డాక్టర్ సృజన్‌కుమార్, షాపు యాజమానులు నందకిషోర్, సిద్ధిరాములు, భైరవప్రసాద్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మున్నూరుకాపు ఉపాధ్యాయులకు అభినందన సభ

కామారెడ్డి టౌన్: డీఎస్సీ–2024లో ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన మున్నూరు కాపు టీచర్లకు ఈనెల 20న జిల్లా కేంద్రంలోని సంఘంభవనంలో అభినందన సభ, సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిండ్ల అంజయ్య, పెట్టిగాడి అంజయ్యలు గురువారం తెలిపారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా సన్మానం ఉంటుందన్నారు.

వైభవంగా చందవ్వ, పాపమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన



మద్నూర్(జుక్కల్): కోడిచిరలో నూతనంగా నిర్మించిన గడి చందవ్వ, పాపమ్మ గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తులు గురువారం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

